మహబూబ్‌నగర్
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## రాజీమార్గమే రాజమార్గం..

### ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రజిని



**వనపర్తి టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త :** మండల న్యాయ సేవాధికార సంస్థ వనపర్తి ఆదేశానుసారం జాతీయ లోక్‌అదాలత్ సమావేశం మంగళవారం జాతీయ లోక్‌అదాలత్ సమావేశం కోర్టు కానిస్టేబుల్‌తో నిర్వహించడం జరిగింది. రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో పరిష్కారం కావాలని కోరారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి వి.రజని రాజీమార్గమేరాజ మార్గం అన్నట్లు సత్వర న్యాయం ద్వారా పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను పరిష్కారం చేయాలని కోరారు. ఈ సమావేశాన్ని జానకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, అన్ని పోలీసు స్టేషన్ లకు సంబందించిన కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు

**కంటోన్మెంట్, నవంబర్ 1, ప్రభాతవార్త :** కార్మీక మాసాన్ని పురస్కరించుకొని పుణ్య క్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేసినట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్ తెలిపారు. మంగళవారం జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎం మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భం అలియాబాద్‌లోని రత న్నలాయం వర్గల్‌లోని సరస్వతీ దేవాలయం, కొమురవెల్లిలోని మల్లికార్జున స్వామి దేవాలయం, కిసర గుట్టలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం, చీర్యాల లక్ష్మీ నరి న్సంహ్మా స్వామి దేవాలయాల పుణ్యక్షేత్రాలకు వెళ్లే బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేససినట్లు ఆయన తెలిపారు.5 ఆలయాల దర్శించుకునేందుకు పెద్దల కు టికెట్ ధర 500 రూ. 12 సంవత స్రాలలోపు పిల్లలకు రూ.300 టికెట్ ఉంటుంద న్నారు. అదే విధంగా నగరంలోని వివిధ కాలనీల నుంచి 30 నుంచి 40 మంది ప్రయాణికులు ఒకేచోటు నుండి బయలు దేరితే వారి వద్దకు అదనపు రుసుము వసూల్ చేయకుండా పుణ్యక్షేత్రాలకు తీ సుకెళ్తామని ఆయన తెలిపారు. ఆసక్తిగల వారు ఎవరైనా ఉంటే 9959226143, 9490577379 నెంబర్లను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై పర్వతాలు



సైబర్ నేరాళ్ల పై యువకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 1, ప్రభాతవార్త :** మక్తల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై పర్వతాలు యువకులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని సైబర్ నేరగాలపట్ల అప్రమత్తంగా ఉండాలి తెలిపారు. సైబర్ నేరగాళ్ల లాటరీలు తగిలాయని, గిఫ్ట్‌లు వచ్చాయని, కస్టమర్ కేర్ నెంబర్ గురించి ఆన్‌లైన్‌లో వెతకరాదని, ఇక త్వరలో 5జీ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఈ సేవలు పొందడానికి లేదా త్రీజీ లేదా ఫోర్ జీ సిమ్‌ని 5జీ గా మార్చడానికి ఈ లింక్ క్లిక్ చేయండని, ఈ యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోండని, ఓటీపీ చెప్పండి అని మెసేజ్ గాని కాల్ రావచ్చు వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని తోటి వారికి అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చే అనుకోకుండా మోసపోతే వెంటనే 1930కి లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసు వారికి సమాధానం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు, యువకులు పాల్గొన్నారు.

## బిసి-ఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్‌గా మానస గణేష్

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** బిసి-ఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్‌గా మానసగణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు సోమాజిగూ డ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమితి వ్యవస్థాపకులు ఏ.ఎల్ మల్లయ్య, ప్రొఫెసర్ భాగయ్యలు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా బిసికులాల రిజర్వేషన్, సంక్షేమానికి కృషి చేస్తున్నందుకు ఈబాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిపారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందుకు ధన్యవాదా లు తెలుపుతూ వారిసలహాలు, సూచనలతో రిజర్వేషన్ పరిరక్షణకు శాయ శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పదోన్నతులలో బిసిలకు న్యాయం చేయండి

### సిఎండీ ప్రభాకర్‌రావుకు తెలంగాణ బిసి ఇంజనీర్స్ ఫెడరేషన్ వినతి



సిఎండీకి వినతిపత్రం ఇస్తున్న సమ్మయ్య, సతీష్ తదితరులు

**హైదరాబాద్, నవంబర్ 1,ప్రభాతవార్త :** పదోన్నతుల రిజర్వేషన్ విషయంలో న్యాయం స్థానం, ప్రభు త్వం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని తెలంగాణ బిసి ఇంజనీ ర్స్ ఫెడరేషన్ ట్రాన్స్ కో,జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావును కోరిం ది. ఈమేరకు మంగళ వారం ఫెడరేషన్ అధ్య క్ష ప్రధాన కార్యదర్శు లు దేవల్ల సమ్మయ్య, సతీష్‌కొట్టేల ఆధ్వర్యంలోని ఇంజనీర్ల బృందం విద్యుత్ సౌధలోని సిఎండీ కార్యాలయంలో ప్రభాకర్‌రావుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ నియామక సమయంలో రిజర్వేషన్లతో పాటు పదోన్నతుల సమయంలో కూడా రిజర్వేషన్ కోటా పూర్తిస్థాయిలో అమలు చేయడంతో బిసిలకు ఇతర వర్గాలకు తీరని అన్యాయం జరుగుతందని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతుల సమయంలో సినీయారిటీతోపాటు మెరిట్‌ను, కా న్సీక్వెన్సీయల్ సినీయారిటీ, అడిక్వసీని పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈవిషయంపై ఇటు యాజమాన్యం అటు న్యాయస్థానాలకు విన్నవించగా ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. ఇంజనీర్ల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి న సిఎండీ తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు కె.రాజు, రమేష్, పృధ్వీ, రవీందర్ శంకర్, నవీ న్, కృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయంలో ఇందజ్రాలంలో డిప్లమా కోర్సు

**నాంపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవి ద్యాలయంలో 2022-23 విద్యాసంవత్సరానికిగాను కొత్తగా ఇంద్రజాలంలో డిప్లమా కోర్సును ప్రారంభిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు. ఇంద్రజాలకు సామలవేణు ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సును ఈ విద్యా సంవత్సరం నుండి డిప్లమా కోర్సును ప్రారంభిం చాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సంవత్సరంపాటు నిర్వహించే ఈ కోర్సులో చేరడానికి ఎలాంటి వయోపరిమితి లేదని, 10వ తరగతిలో ఉత్తీర్ణులైన ఆసక్తిగత అభ్యర్థులు అందరూ అర్హులేనని వివరించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబరు 10వ తేదీలోపున విశ్వవిద్యాల యంలోని జానపద విభాగంలో సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయ 9059794553 నంబరులో సంప్రదించవలసినదిగా రిజిస్ట్రార్ సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

## అబద్ధపు ప్రచారం మానుకోవాలి

**అమరచింత, నవంబర్ 1, ప్రభాతవార్త :** కురుమూర్తి ఆభరణాల ఊరేగింపు సందర్భంగా అక్కడ ప్లెక్సీల గొడవ లేకున్నా, కావాలని గొడవ సృష్టించి తెరాస కార్యకర్తలె తనపై దాడి చేసారంటూ సానుభూతి రాజకీయం కోసం అబద్ధపు ప్రచారం చేస్తోన్న వర్కటం జగన్నాథం రెడ్డి తీరు మార్చుకోవాలని కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి టీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ తోకలి రమేష్ లు పేర్కొన్నారు. మంగళవారం అమరచింతలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెరాస పార్టీలో ఉన్నామని చెప్పుకుంటున్న వర్కటం ఏ రోజు అయిన నీ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోటో గానీ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోటో గానీ, స్థానిక శాసనసభ్యులైన చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఫోటో గాని ఇతర నాయకుల ఫోటోస్ గాని వేయకుండా పార్టీని పార్టీ అధిష్టానాన్ని అగౌరవ పరిచింది మీరు కదా అని వారు తీవ్రంగా ప్రశ్నించారు. సానుభూతి కొరకు అనుకూలమైన వారితో నాలుగు వీయోలు పెట్టించి బ్యానర్ల మీదకి ట్రాఫిక్ డైవర్ట్ చేస్తున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపులో మీరు హైదరాబాద్ నుంచి తెప్పించుకున్న బౌనర్లతో అరుపులు కేకలు పెడుతూ తోపులాడి భక్తులను అక్కడ కార్యకర్తలను భయాందోళనకు గురి చేసింది నిజం కాదా అని అన్నారు. అధిష్టాన పార్టీ పిలుపునిచ్చిన ఏ కార్యక్రమంలో పాల్గొనని నువ్వు ఎట్లా తెరాస నాయకులు అవుతారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి రఫీ, టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా శివ, టీఆర్ఎస్ నాయకులు విజయ్, శంకర్ నాయక్, ప్రేమ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నూతన నగర కమిటీ నియామకం




నగర కమిటీ సమావేశానికి హాజరైన ఏబీవీపీ విద్యార్థులు

**వనపర్తి టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త :** అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో కమిటీ వేయడం జరిగింది. నగర కార్యదర్శి గా బాలకృష్ణ, నగర సంయుక్త కార్యదర్శిగా రవి, రమేష్, గణేష్, నగర ఉపాధ్యక్షుడు అనూష, లోకేష్, కార్తీక్, రాష్ట్రీయ కళమంచు ప్రణీత, శ్రీజ, నగర ఎస్ఎఫ్‌డీ కావ్యశ్రీ, నందు, నగర ఎస్ఎఫ్ఎస్ తులసి, మీనాక్షి, నగర హాస్టల్ కన్వీనర్ భవిత, ప్రణిత, రవి, నగర మహిళా కన్వీనర్ దీపిక, నగర మహిళా కోకన్వీర్ గా అనూష, నగర సోషల్ మీడియా కన్వీనర్ గా శశి కుమార్, సెంట్రల్ జోనల్ ఇన్చార్జ్ వంశీ, భగత్ సింగ్, జోనల్ ఇన్చార్జ్ సాయి, అంబేద్కర్ జోనల్ ఇన్చార్జ్ కేదర్‌నాథ్, కేడీఆర్ జోనల్ ఇన్చార్జ్ కార్తీక్ ఈ కార్యక్రమంలో పాలమూరు విభాగ్ సంఘటన మంత్రి రామకృష్ణ, నగర సంఘటన మంత్రి హారీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీశ్, మని, పవన్, భాను తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు



భవన నిర్మాణం కోసం తవ్వకాలు చేపట్టిన దృశ్యం

**యూసుఫ్‌గూడ, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఎర్రగడ్డ డివిజన్ సారధినగర్ సొసైటీలో అక్రమ నిర్మాణపనులను ఖైరతాబాద్ మండలం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఇందుకు కారకులైన వారిపై ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సారధినగర్‌లో యూఎల్‌సీ క్లియ ర్‌గాని సుమారు 17 ప్లాట్లు ఉండటంతో ఆయాస్థలాల్లో రెవెన్యూ అధికారుల ప్రభుత్వ స్థలాలుగా గుర్తించి బోర్డులు పెట్టారు. వీటిలో ప్లాట్ నెం.48, 50, 51, 55, 56, 57 ఆరు ప్లాట్లలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం 2016 సంవత్సరంలో ప్రభుత్వం స్థలం కేటాయించటమే కాకుండా 2017 సంవత్సరంలో పనులుసైతం ప్రారంభించా రు. ఈ క్రమంలో కొంతమంది ఈ స్థలాలు తమవంటూ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కట్టకుండా కోర్టులో స్టే తేవడంతో పనులు ఆగిపోయాయి. ప్లాట్ నెం. 55లో ఇల్లు కట్టేందుకు యజమాని 2021 సంవత్సరంలో జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతి పొందటమే కాకుండా మోటర్ బోర్ వేశారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు డబల్ బెడ్‌రూమ్ ఇళ్లకోసం కేటాయించటమే కాకుండా కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో బోరు ఎలా వేస్తారని బోర్‌ను సీజ్ చేశారు. తమ వద్ద అన్ని దస్తావేజులతో పాటు అనుమతులు ఉన్నాయని స్థల యజమాని చెప్పడంతో రెవెన్యూ అధికారులు యూఎల్సీ సర్టిఫికెట్ ఎలా వచ్చిందని విచారణ చేశారు. యూఎల్సీ నకిలీది సృష్టించా రని తెలియడంతో భవన నిర్మాణ పనుల అనుమతులు రద్దు చేయాలని రెవెన్యూ అధికారులు జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళికా అధికారులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు అందజేసిన రిపోర్టులు పరిశీలించిన జీహెచ్‌ఎంసీ అధికారులు భవన నిర్మాణ అనుమతులు రద్దు చేసినట్లు తెలియజేస్తూ ఈ ఏడాది జూన్‌లో స్థల యజమానికి నోటీసు అందజేశారు. నాలుగు నెలల పాటు ఎలాంటి నిర్మాణాలు జరగకుండా పనులు అవసరమైన చర్యలు చేపట్టారు. కోర్టు స్టే ఆర్డర్‌తో ఉన్నస్థలంలో తిరిగి గత నెల 31వ తేదీన అక్రమంగా భవన నిర్మాణానికి పనులు మొదలు పెట్టడంతో రెవెన్యూ విభాగం ఎమ్.ఆర్.ఐ హారిక, ఎస్ఆర్ఐ సందీప్‌కుమార్ పోలీసుల సహకారంతో పనులు అడ్డుకున్నారు.

## మనస్థాపంతో వ్యక్తి మృతి

**మక్తల్, నవంబర్ 1, ప్రభాతవార్త :** దాదాన్‌పల్లి గ్రామానికి చెందిన కొండదొడ్డి లక్ష్మారెడ్డి తండ్రి పెద్ద నర్సప్ప(52) తన భార్య అగు కొండదొడ్డి సులోచనమ్మ భార్య లక్ష్మారెడ్డి తన ఊరిలో చిన్న దొంగతనాలు చేస్తూ ఉండగా అందుకు తన భార్య చెడు ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా చాలా సార్లు చెప్పిన కూడా తన భార్య ప్రవర్తనలో ఎలాంటి మార్పురాలేదు. దాదాన్‌పల్లి గ్రామస్థులు కుర్వ నర్సిములు కొడుకు కర్రి లింగన్న, వెంకటమ్మ భార్య తెలుగు నర్సింహ వీరి ఇంట్లో కూడా తన భార్య కొండదొడ్డి సులోచనమ్మ దొంగతనం చేసిందని వీరు కూడా అనుమానం వ్యక్తం చేశారు. నిన్న రాత్రి ఇట్టి విషయంలో ఇంట్లో భార్య,భర్తలు గొడవపడ్డారు. దానికి కొండదొడ్డి లక్ష్మారెడ్డి తీవ్ర మనస్థాపానికి గురై తన వ్యవసాయ భూమిలో గల నెమెల్ల(తవిసి) చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై మక్తల్ పోలీస్ స్టేషన్ లో మృతుడి కొడుకు కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.



## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - టిఎస్ఆర్‌టిసి జేఏసి వైస్‌చైర్మన్ కె.హనుమంతు మూదిరాజ్

**చిక్కడపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికలకు ముందే ఆర్టీసి ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిఎస్ఆర్‌టిసి జేఏసి వైస్‌చైర్మన్ కె.హనుమంతు మూదిరాజ్ డిమాండ్ చేశారు. చట్టప్రకారంగా న్యాయంగా ఇవ్వాల్సిన వేతన సవరణలు, అదే విధంగా యూనియన్‌ల కు అనుమతులు, రెండు డీఏలు, యాజమాన్యం వాడుకున్న సీసీఎస్, పీఎఫ్, ఎస్ఈఆర్‌బిఎస్, ఎస్‌బిటిలలో ఆర్టీసి కార్మికులు పొదుపు చేసుకున్న డబ్బులు వెంటనే ఇవ్వాలని, అదే విధంగా చట్టవ్యతిరేక డ్యూటీలు తీసివేయాలని, పెంచిన పనిభారాన్ని తగ్గించాలని, ఆర్టీసి డిపోలను పెంచాలి, ఉద్యోగులను నియమించాలని, ప్రధానమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ప్రతిఒక్కరు ఆలోచించాలని కోరారు. నగరంలో ఒక్కొక్క దగ్గర రెండు డిపోలుంటే వాటిని ఒక్కొక్క డిపోగా చేస్తూ ఆర్టీసిని, సిబ్బందిని కుదిస్తుంటే కార్మికులు గమనించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి టిఎస్ఆర్‌టిసికి ఆర్టీసి ఉద్యోగులకు మంచి చేయాలని ఉంటే చిత్తశుద్ధి ఉంటే అన్ని పరిష్కరిస్తారని, కాని మూడు డీఏలు ఇవ్వడానికి, సకల జనుల సమ్మెలో ఉండి రిటైర్ అయినటువంటి ఉద్యోగులకు 24రోజుల వేతనం డబ్బులు ఇవ్వడానికి, ఫెస్టివల్ అడ్వాన్స్ ఇవ్వడానికి ఎన్నికల సంఘం అభ్యంతరం తెలపనప్పుడు పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు, యూనియన్‌లను అనుమతించడానికి, బకాయిపడ్డ డబ్బులను ప్రభుత్వం ఇస్తానంటే ఈసీ ఎందుకు అభ్యంతరం తెలుపుతుందని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ముఖ్యంగా మునుగోడు ఉప ఎన్నికల్లో ఇప్పుడు టిఆర్ఎస్‌కు ఓట్లు వేయండి అని చెప్పేవాళ్లు సమాధానం చెప్పాలని అన్నారు. సిఎం కెసిఆర్, హరీష్‌రావు, కెటిఆర్, ఆర్టీసి చైర్మన్‌లు ఆర్టీసి

## క్షయవ్యాధిపై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న డా.సాయినాథ్ రెడ్డి

**వనపర్తిటౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త :** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యలయంలో క్షయవ్యాధిపై పీహెచ్‌సీ మదనాపూర్, అప్పరాల, తిప్పడంపల్లి, కొత్తకోటలో పని చేసే ఆరోగ్య కార్యకర్తలకు ఓరియెంటేషన్ సదస్సును డాక్టర్ సాయినాథ్ రెడ్డి, టీబీ ప్రోగ్రాం అధికారి డా. జోషి, టీబీ కోఆర్డినేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వనపర్తి జిల్లా క్షయవ్యాధి పై ప్రథమ స్థానం, సర్టిఫికేట్ వస్తుందని అన్నారు. ఈ విషయం పై రాష్ట్ర స్థాయి సభ్యులు క్షేత్రస్థాయిలో ఎలా ఉందని సందర్శించడానికి ఈనెల ఆఖరున వస్తున్నారని ఆయన తెలిపారు. క్షయవ్యాధి లక్షణాలు వారాల పైబడి జ్వరం, వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. క్షయవ్యాధి ఉన్న వ్యక్తి 6నెలలు తప్పకుండా ముందులు వాడితే పూర్తిగా తగ్గుతుందని ఆయన సూచించారు. ఒక్క క్షయ వ్యాధి పేషెంటుకు తెలంగాణ ప్రభుత్వం రూ.2,500 బ్యాంకులో జమ చేస్తారని 6నెలల వరకు ఈ అమౌంట్ వేస్తారని ఆయన తెలిపారు. టీబీ పోషణ యోజన ప్రైవేటు ఆర్గనైజేషన్ నెలకు సరిపడు సరుకులు ఇస్తున్నారని తెలిపారు. వనపర్తి జిల్లాలో మొత్తం క్షయవ్యాధిగ్రస్తులు 534 మంది ఉన్నారని ఆయన అన్నారు. ఈ ఓరియెంటేషన్ కార్యక్రమం అన్ని ప్రాథమిక ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తి స్వాములను ఆహ్వానించిన పాలమూరు అయ్యప్ప స్వాములు



ఆహ్వానం పలుకుతున్న పాలమూరు స్వాములు

**వనపర్తి టౌన్, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం అయ్యప్పలు స్వాముల సమక్షంలో ఈనెల 19తేదీన పాలమూరు లోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో జరుగు శ్రీధర్మశాస్త్ర కళ్యాణ మహోత్సవానికి వనపర్తి అయ్యప్ప స్వాములకు పాలమూరు అయ్యప్పలు ఆహ్వానించారు. మంగళవారం వనపర్తి అయ్యప్ప దేవాలయంలో మహబూబ్‌నగర్ నుండి వచ్చిన స్వాములు ప్రవచనాలు చెప్పి స్వామివారి కళ్యాణ వైభోగం గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ధర్మశాస్త్ర చేపడుతున్నామని అందరు స్వామి వారి కళ్యాణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి గురు స్వాములు మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, గురు స్వామి రంగం వెంకటేష్ స్వామి, సిద్దాంతి రమేష్, కాగితాల లక్ష్మీనారాయణ, వెంకన్న, పాలమూరుకు చెందిన నిర్వాహకులు సీమ నరేందర్, గురు స్వామి ఇరువంటి శ్రవణ్‌కుమార్ స్వామి పాల్గొన్నారు.

## అమరచింత మండల తహసిల్దార్‌గా షేక్ చాంధ్ భాష



షేక్ చాంద్ భాష

**అమరచింత, నవంబర్ 1, ప్రభాతవార్త :** అమరచింత మండల నూతన తహసిల్దార్‌గా షేక్ చాంద్ భాష మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అమరచింత తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సింధూజ ఆత్మకూర్ మండలానికి బదిలీ అయ్యారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏడగా విధులు నిర్వహిస్తున్న షేక్ చాంద్ బాష అమరచింత మండల తహసిల్దార్ విధుల్లో చేరారు. పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తహసిల్దార్ తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

**నారాయణపేట ప్రతినిధి, నవంబర్ 1, ప్రభాతవార్త :** మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వాకిటి శ్రీహరి డీసీసీ అధ్యక్షుడు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మక్తల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సంబందించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మండల అధ్యక్షుల సమక్షంలో ముందుగా పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వృద్దులకు, అనాథలకు, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మీ నరసింహులు, పట్టణ అధ్యక్షుడు రవి కుమార్, వెంకటేష్, యూత్ నాయకులు గోవర్ధన్ తో పాటు వివిధ గ్రామా సర్పంచులు, అధ్యక్షులు, యువకులు, పెద్దలు,పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు

## - డిఎం రాంమోహాన్

**కంటోన్మెంట్, నవంబర్ 1, ప్రభాతవార్త :** కార్మీక మాసాన్ని పురస్కరించుకొని పుణ్య క్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేసినట్లు కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహాన్ తెలిపారు. మంగళవారం జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎం మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భం అలియాబాద్‌లోని రత న్నలాయం వర్గల్‌లోని సరస్వతీ దేవాలయం, కొమురవెల్లిలోని మల్లికార్జున స్వామి దేవాలయం, కిసర గుట్టలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం, చీర్యాల లక్ష్మీ నరి స్ంహ్మా స్వామి దేవాలయాల పుణ్యక్షేత్రాలకు వెళ్లే బస్ సర్వీస్‌లను ఏర్పాటు చేసిసినట్లు ఆయన తెలిపారు.5 ఆలయాల దర్శించుకునేందుకు పెద్దలకు టికెట్ ధర 500 రూ. 12 సంవత్సరాలలోపు పిల్లలకు రూ.300 టికెట్ ఉంటుంద న్నారు. అదే విధంగా నగరంలోని వివిధ కాలనీల నుంచి 30 నుంచి 40 మంది ప్రయాణికులు ఒకేచోటు నుండి బయలు దేరితే వారి వద్దకు అదనపు రుసుము వసూల్ చేయకుండా పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఆసక్తిగల వారు ఎవరైనా ఉంటే 9959226143, 9490577379 నెంబర్లను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మునుగోడులో ఈటెల రాజేందర్‌పై దాడిని ఖండిస్తున్నాం

## - ప్రజాసంఘాల ఐక్యవేదిక

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** మునుగోడులో ఈటెల రాజేందర్‌కు వస్తున్న క్రేజ్‌ను చూసి తట్టుకోలేక టిఆర్ఎస్ నాయకులు ఆయనపై కుట్రచేసి దాడిచేశారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసంఘాల ఐక్యవేదిక తెలిపింది. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోళ్ల కరుణాకర్, తెలంగాణ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు అల్లంపల్లి రాంకోఠి, బిజెపి రాష్ట్ర నాయకులు మన్మదరెడ్డి, బిసియువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతుల రామ్మూర్తిగౌడ్ తదితరులు హాజరై



సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్, రాంకోఠి

ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందని పరిపాలన కంటే రాష్ట్రాన్ని నాశనం చేయడంలో కెసిఆర్ కుటుంబం ముందు నడుస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని పలివెల గ్రామంలో ప్రశాతంగా ప్రచారం నిర్వహిస్తున్న ఈటెల రాజేందర్‌పై టిఆర్ఎస్ నేతలు రాళ్లు, బీరుసీసాలను దాడికి పాల్పడ్డారని దీనికి కారణమైన పల్లారాజేశ్వర్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో ప్రశ్నించే హక్కులేదని, రాజ్యాంగం ప్రకారం పాలనగానీ జరగడం లేదన్నారు. ముఖ్యమంత్రి లోపాలను నేరుగా ప్రశ్నిస్తున్నందుకే ఇలాంటి దాడులకుపాల్పడుతున్నారని మండిపడ్డారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**యూసుఫ్‌గూడ, నవంబర్ 1, ప్రభాతవార్త :** ప్రజలకిచ్చిన వగ్దానాలను నెరవేర్చటంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. మంగళవారం రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ ఎఫ్‌నగర్ ఫేజ్1లో రూ.37 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ సీఎన్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులకు రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు అడిగిన వెంటనే నిధులు కేటాయించి ఎంతో సహకరించారని పేర్కొన్నారు. ప్రజలకు తాము ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు మన్సూర్, ప్రధాన కార్యదర్శులు సింగారి శ్రీనివాస్, నాగరాజు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న మాగంటి గోపీనాథ్

# వాగ్గేయకారుడు అన్నమయ్య




సంకీర్తనల గోష్ఠిగానం నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** వాగ్గేయకారుడు అన్నమయ్య కీర్తనలు బహుళ ప్రచారంలో ఉండడమే కాక పలు సంస్థలు ఆయన సంకీర్తనల గోష్ఠిగానంనిర్వహిస్తుంటారు, ఇందుకు కారణం పాడుకునేందుకు సులువుగాను సాహి త్యం భావబంధురంగా ఉండడమేనని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఎస్ఏఎస్ఎస్వి చారిటబుల్ ఫౌండేషన్ అధినేత, ప్రముఖ ఆధ్యాత్మిక గాయకుడు, గురుశ్రీ వెంకటేశ్వర్లు కోటపాటి గోవింద దాసు ఆధ్వర్యంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణానక్షత్రం సందర్భంగా 'అన్నమయ్య సంకీర్తన నైవేధ్యం-1' పేరుతో భక్తి సంగీత విభావరి కార్యక్రమం అందరిని ఆధ్యాత్మికసాగరంలో తేలియాడించింది. సంకీర్తనల గానగోష్ఠికి బోళ్ళగౌరి నివేదిత, రాగప్రణవ్ గాత్ర సహకారం అందించగా వింద్యావళి, సౌజన్య, గిరిజ,లాస్య, శ్రేయ, క్రియ, వర్షిత, అభిజిత్, కౌస్తుభ తదితరులు బృందగానం చేశారు.

# అక్రమంగా భవన నిర్మాణం కోసం తవ్వకాలు

**యూసుఫ్‌గూడ, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఎర్రగడ్డ డివిజన్ సారధినగర్ సొసైటీలో అక్రమ నిర్మాణపనులను ఖైరతాబాద్ మండలం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఇందుకు కారకులైన వారిపై ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సారథినగర్‌లో యూఎల్‌సీ క్లియర్‌గాని సుమారు 17 ప్లాట్లు ఉండటంతో ఆయాస్థలాల్లో రెవెన్యూ అధికారుల ప్రభుత్వ స్థలాలుగా గుర్తించి బోర్డులు పెట్టారు. వీటిలో ప్లాట్ నెం.48, 50, 51, 55, 56, 57 ఆరు ప్లాట్లలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం 2016 సంవత్సరంలో ప్రభత్వం స్థలం కేటాయించటమే కాకుండా 2017 సంవత్సరంలో పనులుసైతం ప్రారంభించారు. ఈ క్రమంలో కొంతమంది ఈ స్థలాలు తమవంటూ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కట్టకుండా కోర్టులో స్టే తేవడంతో పనులు ఆగిపోయాయి. ప్లాట్ నెం.55లో ఇల్లు కట్టేందుకు యజమాని 2021 సంవత్సరంలో జీహెచ్ఎంసీ నుంచి అనుమతి పొందటమే కాకుండా మోటర్ బోర్ వేశారు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు డబల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం కేటాయించటమే కాకుండా కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో బోరు ఎలా వేస్తారని బోర్‌ను సీజ్ చేశారు. తమ వద్ద అన్ని దస్తావేజులతో పాటు అనుమతులు ఉన్నాయని స్థల యజమాని చెప్పడంతో రెవెన్యూ అధికారులు యూఎల్సీ సర్టిఫికెట్ ఎలా వచ్చిందని విచారణ చేశారు. యూఎల్సీ నకిలీది సృష్టించారని తెలియడంతో భవన నిర్మాణ పనుల అనుమతులు రద్దు చేయాలని రెవెన్యూ అధికారులు జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళికా అధికారులకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు అందజేసిన రిపోర్టులు పరిశీలించిన జీహెచ్ఎంసీ అధికారులు భవన నిర్మాణ అనుమతులు రద్దు చేసినట్లు తెలియజేస్తూ ఈ ఏడాది జూన్‌లో స్థల యజమూనికి నోటీసు అందజేశారు. నాలుగు నెలల పాటు ఎలాంటి నిర్మాణాలు జరగకుండా పనులు అవసరమైన చర్యలు చేపట్టారు. కోర్టు స్టే ఆర్డర్‌తో ఉన్నస్థలంలో తిరిగి గత నెల 31వ తేదీన అక్రమంగా భవన నిర్మాణానికి పనులు మొదలు పెట్టడంతో రెవెన్యూ విభాగం ఎమ్.ఆర్.ఐ హారిక, ఎస్ఆర్ఐ సందీప్‌కుమార్ పోలీసుల సహకారంతో పనులు అడ్డుకున్నారు. కారకులైన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని వారు పేర్కొన్నారు.





గ్రంథావిష్కరణ కావించి రఘుశ్రీ భార్యకు తొలిప్రతినందిస్తున్న రమణాచారి

# భార్యాభర్తల మధ్య పరస్పర ప్రేమావాత్సల్యాలుండాలి

## - డా. కె.వి.రమణాచారి

**రవీంద్రభారతి, నవంబరు 1, ప్రభాతవార్త :** భార్యాభర్తలు ఇరువురి మధ్య అన్ని విషయాల్లో పూర్తి అవగాహనతోపాటు పరస్పర మమతానురాగాలు, గౌరవాభిమానాలు, ప్రేమావాత్సల్యాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలు మంత్రి శ్రీదేవి, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, యక్కలదేవర బాలు, సంస్థ అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు, డా. లలితవాణి, శ్రీరామమూర్తి, యదుమోహన్, గ్రంథ రచయిత రఘుశ్రీ తదితరులతో కలిసి రచయిత రఘుశ్రీ రచించిన 'శ్రీమతికి ప్రేమతో' గ్రంథాన్ని ఆవిష్కరించి తొలిప్రతిని రఘుశ్రీ భార్యకు అందజేసి ఘనంగా సత్కరించి ప్రసంగిస్తూ రఘుశ్రీ భార్యాభర్తల అనుబంధాన్ని అందరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో హృదయాలకు హత్తుకుపోయేలా అద్భుతంగా తేట తెలుగులో అందంగా చెప్పారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త డా. పెరుంబూదూరు శ్రీరంగాచార్యకు జీవితసాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. సభాసమన్వకర్తగా సంస్థ వ్యవస్థాపకుడు చిమ్మపూడి శ్రీరామమూర్తి వ్యవహరించగా చివరిగా ప్రముఖ సాహితీవేత్త డా. లలితవాణి గ్రంథ సమీక్ష కావించారు.

# బిసి-ఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్‌గా మానస గణేష్



**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** బిసి-ఏ కులాల పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్‌గా మానసగణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమితి వ్యవస్థాపకులు ఏ.ఎల్ మల్లయ్య, ప్రొఫెసర్ భాగయ్యలు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా బిసికులాల రిజర్వేషన్, సంక్షేమానికి కృషి చేస్తున్నందుకు ఈబాధ్యతలు అప్పుజెప్పినట్లు తెలిపారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పుజెప్పినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వారిసలహాలు, సూచనలతో రిజర్వేషన్ పరిరక్షణకు శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.

# దళితుల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలి

**కంటోన్మెంట్, నవంబర్ 1, ప్రభాతవార్త :** సామాజిక న్యాయం కోసం, దళితుల హక్కుల సాధన కోసం దళితులంతా సంఘటితంగా ఉద్యమించాలని యూనైటెడ్ దళిత్ ఫ్రంట్ అధ్యక్షుడు అరెపల్లి రాజేందర్, ప్రధాన కార్యదర్శి మేడి సాయికుమార్, బంధు సొసైటీ అధ్యక్షులు పల్లెల వీర స్వామిలు పిలుపు



పాల్గొన్న నేతలు అరెపల్లి రాజేందర్, పల్లెల వీరస్వామి

నిచ్చారు. మంగళవారం సికింద్రాబాద్ వైఎంసీఏలో నిర్వహించిన యూనైటెడ్ దళిత్ ఫ్రంట్ సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. చర్మకార కులవృత్తులపై ఆధారపడిన వారికి చేనేత కార్మికులకు ఇచ్చిన రాయితీ మాదిరిగానే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్నా ఎసీ స్,ఎస్టీ కమీషన్ చైర్ పర స్నను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులు ప్రభుత్వ రంగ సంస్థలల్లో దళితులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకురాలు టీ.ఎన్.సదా లక్ష్మీ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకోల్పాలన్నారు. అదే విధంగా ఆమె జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వ పరంగా నిర్వహిం చాలన్నారు. జూబ్లీ హిల్స్‌లో మాదిగలకు కేటాయించిన 5 ఎకరాల స్థలంలో అరుంధతి పేరుతో భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారిన పట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ముఖ్య మంత్రి కేసీఆర్‌కు పోస్టు కార్డు ద్వారా సమాచారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనైటెడ్ దళిత్ ఫ్రంట్ నేతలు డాక్టర్ చీమ శ్రీనివాస్, ములుగు రాజు పాల్గొన్నారు.

# పదోన్నతులలో బిసిలకు న్యాయం చేయండి

## సిఎండీ ప్రభాకర్‌రావుకు తెలంగాణ బిసి ఇంజనీర్స్ ఫెడరేషన్ వినతి

**హైదరాబాద్, నవంబర్ 1,ప్రభాతవార్త :** పదోన్నతుల రిజర్వేషన్ విషయంలో న్యాయం స్థానం, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని తెలంగాణ బిసి ఇంజనీర్స్ ఫెడరేషన్ ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండీ ప్రభాకర్‌రావును కోరింది. ఈమేరకు మంగళవారం ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవల్ల సమ్మయ్య, సతీష్‌కొట్టేల ఆధ్వర్యంలోని ఇంజనీర్ల బృందం విద్యుత్ సౌధలోని సిఎండీ కార్యాలయంలో ప్రభాకర్‌రావుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ నియామక సమయంలో రిజర్వేషన్లతోపాటు పదోన్నతుల సమయంలో కూడా రిజర్వేషన్ కోటా పూర్తిస్థాయిలో అమలు చేయడంతో బిసిలకు ఇతర వర్గాలకు తీరని అన్యాయం జరుగుతందని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతుల సమయంలో సినీయారిటీతోపాటు మెరిట్‌ను, కాన్సీక్వెన్సీయల్ సినీయారిటీ, అడిక్వసీని పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈవిషయంపై ఇటు యాజమాన్యం అటు న్యాయస్థానాలకు విన్నవించగా ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. ఇంజనీర్ల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సిఎండీ తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇంజనీర్లు కె.రాజు, రమేష్, పృద్వీ, రవీందర్ శంకర్, నవీన్, కృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సమ్మయ్య, సతీష్ తదితరులు



చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సామలహేమ

# ఆశావర్కర్‌లకు ఏకరూప చీరల పంపిణీ

**సికింద్రాబాద్, నవంబర్ 1, ప్రభాతవవార్త :** ఆశావర్కర్‌లు అందిస్తున్న సేవలు ఎనలేనివని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామలహేమ తెలిపారు. సీతాఫల్‌మండి డివిజన్‌లోని కుట్టివెల్లోడి ఆస్పత్రిలోని ఆశా వర్కర్‌లకు కార్పొరేటర్ ప్రభుత్వం తరపున ఆశావర్కర్‌లు ధరించే ఏకరూప చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆశావర్కర్‌లకు డ్రెస్‌కోడ్ పాటించడం కోసం ప్రభుత్వం చీరలను అందజేస్తోందని తెలిపారు. సేవలు అందించే సమయంలో ఏకరూప చీరలను తప్పకుండా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓ సక్కుబాయి, డాక్టర్ పృద్వీ, విజయలు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరంలో పూజలు

**బేగంబజార్, నవంబర్ 1, ప్రభాతవార్త :** కార్తీకమాసాన్ని పురస్కరించుకుని చిన్నబజార్‌లోని చారిత్రాత్మకమైన హన్‌మందిరంలో టిపిసిసి మైనార్టీ లింగ్విస్టిక్ యూత్ చైర్మన్ అశోక్‌మురళీమోహన్‌సింగ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి

**చిక్కడపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి అని నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్నరామ్మూర్తి అన్నారు. తమ గ్రంథాలయానికి ఇప్పటికే ప్రభుత్వం అశోక్‌నగర కేంద్ర గ్రంథాలయానికి వట్టికోట ఆళ్వారుస్వామి పేరును పెట్టడంతో పాటు ఆయన విగ్రహాన్ని కూడా నెలకొల్పేందుకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మంగళవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో తెలంగాణ గ్రంథాలయ పితామహుడు వట్టికోట ఆళ్వారు స్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసన్న రామ్మూర్తి మాట్లాడుతూ తెలంగాణ జాతి గర్వించదగిన వ్యక్తి వట్టికోట ఆళ్వారు స్వామి అని, ప్రజలకు ఆయన చరిత్రను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



జ్యోతి ప్రజల్వన చేస్తున్న దృశ్యం

# ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం

**అఫ్జల్‌గంజ్, నవంబర్ 1, ప్రభాతవార్త :** రాజస్థాన్ ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అబిడ్స్‌లో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో జిఎస్‌టి. సెంట్రల్ కమీషనర్ పి.దేవ్‌రాజ్‌జ్యోతి ప్రజల్వన చేశారు. ఈ సమావేశంలో టిఎస్‌బిఓబి కార్యదర్శిప్రతీక్‌జైన్, జాయింట్ కలెక్టర్ శివనారాయణ, శ్యామ్‌సుందర్‌జాజు, రాజస్థాన్ ప్రగతి సమాజ్ అధ్యక్షులు కమల్‌నారాయణ అగర్వాల్, కార్యదర్శి గోవింద్‌రాఠి, ఆర్ఎం. సాంబు, సురేందర్‌లూనియా, సతీష్‌కాబ్రా, లక్ష్మినివాస్‌శర్మ, డాక్టర్ మోహన్‌గుప్త, అమిత్‌రాఠి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణుల దాడిని ఖండించిన ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ

**అఫ్జల్‌గంజ్, నవంబర్ 1, ప్రభాతవార్త :** తెలంగాణ నాన్‌గజిటెడ్ అధికారుల సంఘం భవనంపై బిజెపి శ్రేణులు చేసిన దాడిని తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సేవ, రత్నా డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ తీవ్రంగా ఖండించారు. సంఘ భవనంపై దాడి చేయడం అంటే తెలంగాణ వాదంపై తెలంగాణ ఉద్యమకారులపై, ఉద్యోగులపై దాడిగా పరిగణిస్తున్నామన్నారు. టిఎన్‌జిఓలు ఆత్మ గౌరవం కలిగిన ఉద్యోగులు అని ఈపార్టీకి కూడా కొమ్ముకాయరని ఏ పార్టీలో అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వంతో సఖ్యతతో ఉండి ఉద్యోగులకు అండగా ఉంటుందని, ఉద్యోగుల సమస్య ల పరిష్కారం కొరకు ప్రభుత్వాలతో సత్సంబందాలు కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా ప్రజలకు అందేలా కృషి చేస్తుందన్నారు. ఉద్యోగుల త్యాగాలను గుర్తించుకోవాలన్నారు. కేంద్ర సంఘం భవనంపై దాడి చేసిన వ్యక్తులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర హోంశాఖమంత్రి మహమ్మద్ అలీ, డిజిపిలకు విజ్ఞప్తి చేశారు.

# విజయం సాధించడంలో వైకల్యం అడ్డుకాబోదు

## - రాష్ట్రమంత్రి పువ్వాడ అజయ్ సతీమణి వసంతలక్ష్మి



ప్రసంగిస్తున్న వసంతలక్ష్మి

**చిక్కడపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** ఎవరైనా విజయం సాధించడంలో వైకల్యం అడ్డుకాబోద ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజ య్ సతీమణి వసం తలక్ష్మి అన్నారు. మం గళ వారం చిక్కడపల్లి లోని బ్రహ్మకుమారీస్ సంస్థలో హెలెన్‌కెల్లర్ మూగ, చెవిటి డిగ్రీ కళాశాలకు చెందదిన మూగ, చెవిటి విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమ తులు అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వసంతలక్ష్మి మా ట్లాడుతూ కొంతమందికి పుట్టుకతో వైకల్యం ఏర్పడుతుందని, మరికొందరికి జీవితంలో జరిగే ప్రమాదాల వల్లకూడా వైకల్యం ఏర్పడుతుందని అన్నారు. అయితే ఏ వైకల్యానికి భయపడవద్దని, జీవితంలో పురోగమించడమే లక్ష్యంగా ముందుకు సాగిపోవాలని అన్నారు. తన భర్త మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు కూడా కళ్ళకు 23సార్లు ఆపరేషన్ జరిగిందని, ఇప్పటికీ కూడా తన భర్తకు ఒక కన్నుతో ఇబ్బందిగానే ఉంటుందని, అయినా కూడా ఆయన ఏనాడూ ఆందోళన పడలేదని, విల్‌పవర్‌తో మెడికల్ కళాశాల స్థాపించారని, ఇప్పుడు మంత్రిగా ఉన్నారని అన్నారు. తన సోదరుడికి కూడా రోడ్డు ప్రమాదం జరిగిందని, ఆయన కూడా ఎంతో గొపపగా జీవితం లో రాణించారని, వైకల్యాన్ని జయించి జీవితంలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెలెన్‌కెల్లర్ డైరెక్టర్ ఖాన్, ప్రిన్సిపాల్ అంజయ్య, న్యాయవాది శ్రీదేవి, వైద్యులు హైమావతితి, బ్రహ్మకుమారీస్ చిక్కడపల్లి సంస్థ శాఖ హెడ్ జయశ్రీ, శ్రీలత, రష్మిత, నర్మద, లక్ష్మి, శోభ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ శ్రీలత రాజయోగ మెడిటేషన్ చేయించి అందరిలో యోగశక్తిని నింపారు. సుమలత ఈ సందర్భంగా విలువలతో కూడిన సమాజం ఏర్పడడానికి ఏం చేయాలనే అంశాన్ని వివరించారు.

# పోలీసుల అదుపులో సీరియల్ నటి నాగవర్ధిని

**హైదరాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** టివిసీరియల్లో జరిగే ట్విస్టులు నిజ జీవితంలో జరిగితే ఎలా ఉంటుందో హైదరాబాద్‌లోనూ అచ్చం అలాగే జరిగింది. ఇందులో పాత్రదారులు, సూత్రదారులు కూడా టివిసీరియల్స్‌లో నటిస్తున్న వారే కావడం కొసమెరుపు. గుప్పెడంత మనస్సు, గుండమ్మకథ, సీరియల్స్‌లో నటిస్తున్న నాగవర్ధిని హైదరాబాద్‌లో సూర్య అనే వ్యక్తితో కలిసి యూసఫ్‌గూడలోని ఓఅపార్ట్‌మెంట్‌లో ఒకే రూంలో ఉంటున్నారు. అయితే నాలుగు నెలల క్రితం సూర్య స్నేహితుడు శ్రీను కూడా అదేరూంకి వచ్చి వాళ్లతో పాటు ఉంటున్నాడు. కొన్ని రోజులకు శ్రీనుతో నాగవర్ధని సన్నిహితంగా ఉండటంతో ఇద్దరి మధ్య చనువు పెరిగింది. దీంతో సూర్యను చంపేసి అడ్డుతొలగించుకోవాలని భావించిన నాగవర్ధిని, శ్రీను కలిసి సూర్యను బిల్డింగ్‌పై నుంచి కిందకు తోసేశారు. ఈఘటనతో సూర్య తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అలాగే నిందితులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నాగవర్ధిని ఇన్నాళ్లూ ఈఇద్దరితో కలిసి రూంలో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. సూర్యతో నాగవర్ధిని గత నాలుగేళ్లుగా సహజీవనం చేస్తున్నట్లు విచారణలో తేలింది.

# తెలుగు విశ్వవిద్యాలయంలో ఇందద్రాలంలో డిప్లమా కోర్సు

**నాంపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యాసంవత్సరానికిగాను కొత్తగా ఇంద్రజాలంలో డిప్లమా కోర్సును ప్రారంభిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు. ఇంద్రజాలకు సామలవేణు ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సును ఈ విద్యా సంవత్సరం నుండి డిప్లమా కోర్సును ప్రారంభించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. సంవత్సరంపాటు నిర్వహించే ఈ కోర్సులో చేరడానికి ఎలాంటి వయోపరిమితి లేదని, 10వ తరగతిలో ఉత్తీర్ణులైన ఆసక్తిగత అభ్యర్థులు అందరూ అర్హులేనని వివరించారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబరు 10వ తేదీలోపున విశ్వవిద్యాలయంలోని జానపద విభాగంలో సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయ 9059794553 నంబరులో సంప్రదించవలసినదిగా రిజిస్ట్రార్ సూచించారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## - టిఎస్ఆర్‌టిసి జేఏసి వైస్‌చైర్మన్ కె.హనుమంతు ముదిరాజ్

**చిక్కడపల్లి, నవంబరు 1, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికలకు ముందే ఆర్టీసి ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టిఎస్ఆర్‌టిసి జేఏసి వైస్‌చైర్మన్ కె.హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. చట్టప్రకారంగా న్యాయంగా ఇవ్వాల్సిన వేతన సవరణలు, అదే విధంగా యూనియన్‌లకు అనుమతులు, రెండు డీఏలు, యాజమాన్యం వాడుకున్న సీసీఎస్, పీఎఫ్, ఎస్ఈఆర్‌బిఎస్, ఎస్‌బిటిలలో ఆర్టీసి కార్మికులు పొదుపు చేసుకున్న డబ్బులు వెంటనే ఇవ్వాలని, అదే విధంగా చట్టవ్యతిరేక డ్యూటీలు తీసివేయాలని, పెంచిన పనిభారాన్ని తగ్గించాలని, ఆర్టీసి డిపోలను పెంచాలి, ఉద్యోగులను నియమించాలని, ప్రధానమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ప్రతిఒక్కరు ఆలోచించాలని కోరారు. నగరంలో ఒక్కొక్క దగ్గర రెండు డిపోలుంటే వాటిని ఒక్కొక్క డిపోగా చేస్తూ ఆర్టీసిని, సిబ్బందిని కుదిస్తుంటే కార్మికులు గమనించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి టిఎస్ఆర్‌టిసికి ఆర్టీసి ఉద్యోగులకు మంచి చేయాలని ఉంటే చిత్తశుద్ధి ఉంటే అన్ని పరిష్కరిస్తారని, కాని మూడు డీఏలు ఇవ్వడానికి, సకల జనుల సమ్మెలో ఉండి రిటైర్ అయినటువంటి ఉద్యోగులకు 24రోజుల వేతనం డబ్బులు ఇవ్వడానికి, ఫెస్టివల్ అడ్వాన్స్ ఇవ్వడానికి ఎన్నికల సంఘం అభ్యంతరం తెలపనప్పుడు పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు, యూనియన్‌లను అనుమతించడానికి, బకాయిపడ్డ డబ్బులను ప్రభుత్వం ఇస్తానంటే ఈసీ ఎందుకు అభ్యంతరం తెలుపుతుందని, దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ముఖ్యంగా మునుగోడు ఉప ఎన్నికల్లో ఇప్పుడు టిఆర్ఎస్‌కు ఓట్లు వేయండి అని చెప్పేవాళ్లు సమాధానం చెప్పాలని అన్నారు. సిఎం కెసిఆర్, హారీష్‌రావు, కెటిఆర్, ఆర్టీసి చైర్మన్‌లు ఆర్టీసి కార్మికులను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారని, ఇది ఎలా నమ్మాలని, సిఎం కెసిఆర్ ప్రగతిభవన్‌కు పిలిపించుకుని అసెంబ్లీలో కూడా పరిష్కరిస్తామని చెప్పిన అంశాలు నేటికి పరిష్కారానికి నోచుకోలేదన్నారు.

## కరెంట్ షాక్‌తో మృతి చెందిన యాదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

**-చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు వసంతం డిమాండ్**



తలారం గ్రామంలోని మృతుడు యాదయ్య కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలను అర్థిక సహాయం అందజేస్తున్న చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వసంతం

**చేవెళ్ళ, నవంబర్ 1, ప్రభాతవార్త**

కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన యాదయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వసంతం డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల మండలం తలారం గ్రామానికి వెళ్లి భాదిత కుటుంబ సభ్యులను పరమర్శించారు. మృతుని కుటుంబానికి పది వేల ఆర్థిక సహయంను అందజేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ నిండు ప్రాణం బలైందన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగంను మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అద్యక్షురాలు దేవర సమత, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మాజీ జిల్లా సర్పంచు సంఘం అద్యక్షుడు మదుసూదన్‌గుప్తా, యువజన కాంగ్రెస్ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఎంపిటిసి రాములు, ముడిమ్యాల శ్రీనివాస్, ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు పెంటయ్యగౌడ్, సత్యం, మాజీ సర్పంచ్ బాలయ్య, మండల యూత్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగియాదయ్య తదితరులు పాల్గోన్నారు.

## మునుగోడులో బిజెపి జెండాను ఎగురవేస్తాం

**- కందాడి సత్తిరెడ్డి**



**నాగారం నవంబర్1, ప్రభాతవార్త :**

మునుగోడు నియోజకవర్గం గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేస్తామని మేడ్చల్ జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపుకు మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోయారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా ప్రజలు చివరికి బిజెపి పార్టీకే పట్టం కడతారని అన్నారు. ప్రచారంలో చివరిరోజున చండూరు మండలంలోని బుడపర్తి, తస్కానిగూడెం, శిద్దిపల్లి, మర్రిగూడెం, చౌటుప్పల్ మండలంలోని నారాయణపురం ఆరెగూడెం, ఇందుర్తి, గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహించారు. మునుగోడు ఉప ఎన్నికలలో ఘోరంగా ఓడిపోతామనే భయంతోనే టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాళ్లతో, కర్రలతోను దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, విజయ్ భాస్కర్ రెడ్డి, నైలేష్, వినోద్, సత్యమూర్తి, మనోహర్, గున్నాల వినోద్, హరిబాబు, శేఖర్, రఘురామ్, చిట్టి రాజు, నారాయణ, వినోద్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లలకు ప్రభుత్వం అండ : చైర్మన్



**నాగారం నవంబరు1, ప్రభాతవార్త :**

పేదింటి ఆడపిల్లల పెళ్లికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీకి చెందిన ఐదమందికి రాంపల్లికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం చైర్మన్ చంద్రారెడ్డి, మండల్ ఎమ్మార్వో గౌరివాత్సల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : చెన్నకేశవరెడ్డి



ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహిస్తున్న గుర్రం చెన్నకేశవరెడ్డి

**యాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిఎస్ పిఆర్‌టియు అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి అన్నారు. ఉపాధ్యాయులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికలలోపునే బదిలీలు, పదోన్నతులు సాధిస్తామన్నారు. పాఠశాలలకు స్కావెంజర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఒత్తిడి తీసుకువస్తామన్నారు. గురుకుల పాఠశాలల టైమింగ్స్ మార్పునకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. సిపిఎస్ రద్దుకు కృషి చేస్తామన్నారు. మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు అధికారక అభ్యర్థి అయిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సరూర్‌నగర్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సైదాబాద్ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్, మండల గౌరవ అధ్యక్షుడు కలకొండ బోజయ్య, మండల ప్రధాన కార్యదర్శి చాట్ల యాదగిరి, యాచారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, తిరుమలేష్, శ్రవణ్, మహేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

**-యువకుడికి తీవ్ర గాయాలు**

**మొయినాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనంతో డివైడర్‌ను ఢీకోట్టుకోని ఒ యువకుడు తీవ్ర గాయాలపాలయిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం దాదాపు 11 గంటల 50 నిమిషాల సమయానికి అజీజ్‌నగర్ గేట్ చౌరస్తా దగ్గరలో ఉన్నటువంటి మజీద్ దగ్గర ఉన్న డివైడర్‌ను ఢీ కోట్టి తలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి, పోలీసులు వివరలాను వెలికితీయగా సుమన్ గౌడ్ (22) పెద్దమంగళారం, మొయినాబాద్ మండలనాకి చెందిన యువకుడుగా గుర్తించారు, బైక్ నెం టిఎస్ 07జెయు 0980 గల బైక్‌తో సోమవారం అర్ధరాత్రి సమయంలో అతివేగంతో అజాగ్రాతగా వాహనాన్ని నడుపుతు డివైడర్‌కు తనే స్వయంగా గుద్దుకోని క్రిందపడి తలకు రక్తగాయాలయ్యాయని దర్యాప్తు అధికారి తెలిపారు.

# భారత్ జోడో యాత్రకు ప్రజలు బ్రహ్మారథం

**-డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి**



భారత్ జోడో యాత్రకు వెళ్లిన చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చేవెళ్ళ, నవంబర్ 1, ప్రభాతవార్త**

భారత జాతి ఐత్యతను కాపాడేందుకు ఏఐసిసి సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ చేపడుతున్న యాత్రకు ప్రజలు బ్రహ్మపథం పలుకుతున్నారని డిసిసి మాజీ అద్యక్షుడు పడాల వెంకట్‌స్వామి అన్నారు. మంగళవారం చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణం వద్ద చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ నాయకుడు సున్నపు వసంతం అద్వర్యంలో పూజలు చేసి రాహుల్ గాంధీ చేపడుతున్న జోడో యాత్రకు వెళ్లారు. డిసిసి మాజీ అద్యక్షుడు పడాల వెంకట్‌స్వామి మాట్లాడుతూ రాహుల్ గాంధీ యాత్రను ప్రతి ఒక్క కాంగ్రేస్ కార్యకర్త విజయవంతం చేయాలన్నారు. చేవెళ్ళ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణం వద్దకు పెద్ద ఎత్తన నాయకులు, కార్యకర్తలు వచ్చి జోడో యాత్రకు భయలుదేరి వెళ్లారు. రాన్ను రోజుల్లో కాంగ్రేస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకోనుందన్నారు. ప్రతి కాంగ్రేస్ కార్యకర్త సైనికునిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ నాయకుడు వసంతం, పిసిసి కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, మండల కాంగ్రేస్ పార్టీ మహిళ అద్యక్షురాలు దేవర సమత, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ నాయకులు సున్నపు వసంతం, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మాజీ జిల్లా సర్పంచు సంఘం అద్యక్షుడు మదుసూదన్‌గుప్తా, యువజన కాంగ్రేస్ నాయకుడు మహేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఎంపిటిసి రాములు, ముడిమ్యాల శ్రీనివాస్, ఆగిరెడ్డి, సీనియర్ నాయకులు పెంటయ్యగౌడ్, సత్యం, మాజీ సర్పంచ్ బాలయ్య, మండల యూత్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగియాదయ్య తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 1, ప్రభాతవార్త:**




ఓరియెంటేషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కేపీఆర్ఐటీ చైర్మన్ ప్రతాపరెడ్డి

విద్యార్థులకు చదువుతో పాటు వినోదం, వికాసం అందిస్తున్నామని కేపీఆర్ఐటీ కళాశాల చెర్మన్-మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఒరియెంటేషన్ కార్యక్రమం (సమ్మేళనం) నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హజరు కాగా ప్రముఖ కంపెనీల సాంకేతిక నిపుణలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. టాటా కంపెనీ, టోస్ట్‌మాస్టర్ ఇంటర్నేషనల్, ఫ్యాక్టలైషన్ కంపెనీల డైరక్టర్లు విద్యార్థులకు అవసరమైన అంశాలను తెలియజేశారు. కళాశాల చైర్మన్ ప్రతాపరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ 4 సంవత్సరాల కాలంలో మెరుగైన భవిష్యత్తు ప్రణాళికను రూపొందించుకునే చేపట్టవలసిన పనులను తెలియజేశారు. చదువుతో పాటు ఆలోచనా సరళీ విధానంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఏలా రూపొందించుకోవాలో విద్యార్థులకు వివరించారు. కేపీఆర్ఐటీలో విద్యతో పాటు విజ్ఞానం, వినోదం, వికాసం అందిస్తున్నారని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డైరక్టర్ వెంకటరమణారెడ్డి, ప్రిన్సిపల్ ఈశ్వర్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు



భారత్ జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**షాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :**

రాహుల్‌గాంధీ ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన భారత్ జోడో యాత్రను అపూర్వ స్పందన వస్తుందని టీపీసీసీ ప్రతినిధి పామెన భీంభరత్ తెలిపారు. మంగళవారం నాగర్‌గూడ నుండి భారత్ జోడో యాత్రకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పామెన భార్గవ్‌రామ్, నాయకులు వెంకట్‌రెడ్డి, బుచ్చయ్య, రవీంద్రనాయక్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల పక్షపాతి చెన్నకేశవరెడ్డిని గెలిపించుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న గోవర్ధన్ యాదవ్

**షాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయుల పక్షపాతి చెన్నకేశవరెడ్డిని గెలిపించుకుందామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్ తెలిపారు. మంగళవారం మండలంలోని షాబాద్, హైతాబాద్, తాళ్లపల్లి, రేగడిదోస్వాడ, పోతుగల్ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన విద్యనందించాలంటే పాఠశాలలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో చెన్నకేశవరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. అందరం చెన్నకేశవరెడ్డికి అండగా నిలిచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకుందామన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు సుదర్శన్, గౌరవ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, నాయకులు నర్సింలు, డేవిడ్‌రెడ్డి, అంజన్న, జంగయ్య, బందయ్య, సత్తయ్య, ఆనంద్, లక్ష్మణ్, భాస్కర్, నర్సింలు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శంకర్‌పల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త :**

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో పాదయాత్రలో మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ తదితరులు ఉన్నారు.

## మునుగోడులో మొయినాబాద్ టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

**మొయినాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :**

మునుగోడు ఉప ఎన్నికల చివరిరోజు ప్రచారంలో మొయినాబాద్ మండల టీఆర్ఎస్ నాయకులు మండల టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పర్మేష్ ఆధ్వర్యంలో మంగళవారం మునుగోడులో జోరుగా ప్రచారం నిర్వహించారు, మునుగోడు నాంపల్లి మండలం పసునూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్ధి పూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం ఖాయం అన్నారు, ముఖ్యమంత్రి కేసిఆర్ అద్భుతమైన సంక్షేమ పథకాలే టీఆర్ఎస్ అభ్యర్దిని గెలిపిస్తాయని అన్నారు, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అంజనేయులు, సురంగల్ వార్డు మెంబర్ కర్రోళ్ల బాస్కర్, మొత్కూపల్లి వార్డు మెంబర్ కిరణ్, మోత్కూపల్లి సునీల్, తదితర టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గోన్నారు.



## రోప్‌స్కిప్పింగ్‌లో రోటర్‌డ్యామ్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, స్కూల్ డైరక్టర్ శ్వేతారెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 1, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. దేశరాజధాని ఢిల్లీలోని తాల్‌కటోర్ స్టేడియంలో అక్టోబర్ 17 నుంచి 19వ తేదీ వరకు ఆర్ఎస్ఎఫ్ఐ రోప్‌స్కి ప్పింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రోప్‌స్కిప్పింగ్ పోటీలను నిర్వహించింది. ఈపోటీల్లో మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం నుంచి పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈపోటీల్లో 8 బంగారు పతకాలు, 9 వెండి పతకాలు, 18 కాంస్య పతకాలతో మొత్తం 35 పతకాలను తెలంగాణ విద్యా ర్థులు సాధించారు. ఈసందర్భంగా రోటర్‌డ్యామ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను రాష్ట్ర రోప్‌స్కిప్పింగ్ అధ్యక్షులు- మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి అభినందించారు. ప్రిన్సిపాల్ రూపారెడ్డి మాట్లాడుతూ మొదటిసారిగా జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్‌లో పాల్గొని విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనను చాటారని తెలి పారు. రోటర్‌డ్యామ్ స్కూల్ విద్యార్థులు 7 బంగారు పతకాలు, ఒక వెండి పతకం, 2 కాంస్య పతకాలను సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని మరిన్ని విజయాలను పొందాలని ఆమె ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో రోటర్‌డ్యామ్ అంతర్జాతీయ పాఠశాల డైరక్టర్ శ్వేతారెడ్డి, రాష్ట్ర రోప్‌స్కిప్పింగ్ ప్రధానకార్యదర్శి భాను ప్రకాష్ నాయర్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపల్లి నవంబరు1, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం పరిధిలోని వెంకటాపూర్ తండా గ్రామానికి చెందిన బురిగళ్ళ కిష్టమ్మ ఇటీవల మరణించడంతో సర్పంచ్ జగ్ని ద్వారా విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయంగా 5వేల రూపాయలను భర్త బురిగళ్ల మైసయ్యకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగన్ గౌడ్, గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్, జంగారెడ్డి పల్లి సర్పంచ్ వరలక్ష్మీ, రాజేందర్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, మేక భరత్ రెడ్డి, బోయ కిషన్ మిన్నాల వినయ్ ఆర్ .లక్ష్మణ్, ఉప సర్పంచ్ లక్కి, మాజీ ఎంపిటిసి నర్సమ్మ, జి.తిరుపతి ఎండి గౌస్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, శ్రీశైలం, శీను, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్ ఆర్థిక సాయం అందజేత

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కటికెల కుమార్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి వారి ఇంటి వెళ్లా కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కరణలకు 3వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఆదర్శ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జోడోయాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు



జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మహేష్

**తలకొండపల్లి నవంబర్1, ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల కేంద్ర నుండి భారత్ జోడో యాత్రకి కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున్న తరలివెళ్లారు. ఈ కార్యక్రమాన్ని తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జుల మహేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా, మాజీ ఎంపిటిసి రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల నాయకులు విష్ణు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిగ్రీ కృష్ణ, మాధవరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, యాదయ్య, రమేష్ మాజీ ఉప సర్పంచ్ చెన్నకేశవులు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శులు రవీందర్ తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు అజీమ్, శంకర్, ఆరిఫ్, నరేష్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, శివ కుమార్ గౌడ్, వెంకటేష్, రాహుల్, వరుణ్, సాయినాథ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ



అంకుశాపూర్ పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు అందజేస్తున్న సర్పంచ్ జలజతో పాటు గ్రామీణ బ్యాంకు అధికారులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:**

బీద ప్రజలకు గ్రామీణ బ్యాంకు వారు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని గ్రామ సర్పంచ్ కొమ్మిడి జలజ అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లో మంగళ వారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు అవుశాపూర్ బ్రాంచి వారు పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పరిధిలోని అనాథ ఆశ్రమంలోని పిల్లలకు బ్యాంకు వారు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చలి కాలంలో చలి తీవ్రతను తట్టుకోవడానికి పంచాయతి సిబ్బందితో పాటు అనాథ పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేసిన బ్యాంకు అధికారులను సర్పంచ్ అభినందనలు తెలిపారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ చింతకింది బాలమణి, కార్యదర్శి మల్లారెడ్డి, వార్డు సభ్యులు అర్థ బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చింతకింది వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ కుటుంబానికి అండగా సిపిఎం : నర్సింహ



కృష్ణ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ

**యాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ అన్నారు. మండల పరిధిలోని చింతపట్ల గ్రామానికి చెందిన మచ్చ కృష్ణ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కృష్ణ కుటుంబానికి రూ. 10,500 నగదు, 50 కెజిల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చ కృష్ణ అనారోగ్యంతో మృతి చెందడం సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మచ్చ కృష్ణ కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం చింతపట్ల సిపిఎం గ్రామశాఖను ఆయన అభినందించారు. యువత సామాజిక సేవలను అందించడంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి మోత్కుపల్లి రమేష్, పిఎన్ఎం జిల్లా నాయకుడు ప్రభాకర్, సిఐటియు నాయకుడు జంగయ్య, చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు గణేష్, గందు యాదయ్య, జిల్లా శేఖర్, శివాజి, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గునగల్‌లో ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ ట్రైనీ అధికారుల పర్యటన



వైకుంఠదామాన్ని పరిశీలిస్తున్న ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ ట్రైనీ అధికారులు

**యాచారం, నవంబర్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గునగల్‌లో ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ ట్రైనీ అధికారుల ఐదు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం రెండవ రోజు గ్రామంలోని డంపింగ్ యార్డు, స్మశాన వాటిక, ఆసరా ఫించన్‌ల పంపిణీలను పరిశీలించారు. ఈత సందర్భంగా పలువురు ప్రజలతో ముచ్చటించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇంజనీరింగ్ ట్రైనీ అధికారులు తరుణ్‌కుమార్, బన్సల్, జ్యోతి తరంజన్ సహు, అర్షద్ అన్సారీ, హేమంత్ కుమార్ మీనా, మనోజ్‌కుమార్, ఎంపిపి కొప్పు సుకన్య భాషా, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, పంచాయితీ కార్యదర్శి రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ జయంతి సందర్భంగా ఎక్తాదివాస్




**మొయినాబాద్, నవంబర్ 1, ప్రభాతవార్త :**

ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్‌గారి జయంతి సందర్బంగా మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామ రెవెన్యూలో గల గ్లోబల్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కళశాల ఎన్ఎస్ఎస్ విద్యార్దుల ఆధ్వర్యంలో ఘణంగా రాష్ట్రీయ ఏక్తాదివాస్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా కళాశాలకు చెందిన నేషనల్ సర్వీస్ స్కీమ్ విద్యార్దులు మొయినాబాద్ మండల కేంద్రం నుండి అజీజ్‌నగర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు, అదేవిధంగా మొయినాబాద్ నుండి మండలంలోని హిమాయత్‌నగర్ అంబేద్కర్ చౌరస్తావరకు యూనిట్ రన్ ను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యార్దులతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ గంగుల పావని మరియు కమలాకర్ రెడ్డి, ఫజికల్ ఎడ్యూకేషన్ టీచర్ మొహమ్మద్ యూనీస్ తధితరులు పాల్గోన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం




**మొయినాబాద్, నవంబర్ 02, ప్రభాతవార్త :**

మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపి అభ్యర్ధి రాజ్‌గోపాల్ రెడ్డి గెలుపు ఖాయం అని మొయినాబాద్ మండల బీజేపి అధ్యక్షుడు మామిడి మధుసుదన్ అన్నారు, మంగళవారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో మొయినాబాద్ మండల బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్‌కు ఒటమి భయం పట్టుకుందని, ప్రజలు టీఆర్ఎస్‌ను నమ్మేపరిస్థితిలో లేరనే ఉద్దేశంతో నీచాతి నీచమైన, రాజకీయానికి టీఆర్ఎస్ పార్టీ పూనుకుందన్నారు, టీఆర్ఎస్ గుండాలతో, దారుణంగా దాడి చేశారని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్దమన్నారు, ఉప ఎన్నికల్లో భాగంగా వెళ్తున్న బీజేపి ఎమ్మెల్యే ఈటేల రాజేందర్ మరియు కార్యకర్తల పై చేసిన దాడి ఈనమైన చర్య అని అన్నారు, ఇది టీఆర్ఎస్ పార్టీ రౌడి ఇజానికి, గుండాయిజానికి నిదర్శనమన్నారు, ప్రజా ప్రతినిధులే ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటే మునుగోడు ప్రజలకు బయాందోళనకు గురవుతున్నారని అన్నారు, ఎన్నికల్లో ప్రజలు టీర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్తారని, బీజేపి పై చేసిన దాడిని మొయినాబాద్ మండల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు, కార్యక్రమంలో మండల కిసాన్ పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి నవంబర్1, ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 63 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా మంగళవారం నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి అంజయ్య మొక్తల శీను ఇంటి నిర్మాణలకు సిమెంట్, తదితర సామాగ్రిని ఇప్పించారు. ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నం మోహన్ రెడ్డి, నాయకులు బోదాసు నరసింహ, ఎండి, రుక్ మాద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

**యాలాల నవంబరు 1,ప్రభాతవార్త :**
గత నెల 23వ తేదీన దైవదర్శనానికి వెళుతూ దుర్ఘటనకు గురై మృతి చెందిన కుటుంబాలను మంగళవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మాజీ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి పరామర్శించారు. అక్టోబరు 23న యాలాల మండలం జుంటుపల్లి గ్రామానికి చెందిన మాణెమ్మ,కవిత,రామకృష్ణలు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో శ్రీశైలం మల్లిఖార్జున దేవాలయానికి బయలు దేరారు.ఈ క్రమంలో హైవేపై ఆర్టీసి బస్సు ఆటోను ఢీ కొట్టింది.ఈ దుర్ఘటనలో పై ముగ్గురు మృతి చెందగా పలువురు గాయాలపాలైన విషయం తెలిసిందే.దీంతో చలించిన ఎమ్మెల్సీ పి.మహేందర్‌రెడ్డి మంగళవారం జుంటుపల్లి గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను ప్రభుత్వపరంగాఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని మహేందర్‌రెడ్డి భరోసా ఇచ్చారు.ఎమ్మెల్సీ తో పాటు గ్రామ సర్పంచు వెంకట్‌రెడ్డి,నాయకులు సురేందర్,శ్రీనివాస్.తదితరులు ఉన్నారు.

## పల్లె ప్రకృతివనంతో ప్రజలకు ప్రశాంతత
### -మాజీ సర్పంచ్ పెంటయ్య


పూడూరు మండలం రాకంచెర్ల పార్కులో మట్టి రోడ్డును ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ పెంటయ్య తదితరులు

**పూడూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :**
పల్లె ప్రకృతివనంతో ప్రజలకు ప్రశాంతత లభించే అవకాశం ఉంటుందని మాజీ సర్పంచ్,డిసిసి కార్యదర్శి పెంటయ్య పేర్కొన్నారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం రాకంచెర్లలోని పల్లె ప్రకృతివనంలో అంతర్గత మట్టిరోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పార్కు అభివృద్ధి చెందితే ప్రతి ఒక్కరికి ప్రశాంతమైన వాతావరణం లభిస్తుందని వివరించారు.పార్కులో నూతనంగా నిర్మిస్తున్న అంతర్గత మట్టిరోడ్డుకు ఇరువైపులా గుంతలు తీయించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కమ్లీబాయి అద్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ రాము,పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్సై గణేష్ సేవలు ప్రశంసనీయం
### అంకితభావంతో పనిచేసే పోలీసులకు గుర్తింపు : ఎస్సై రవిగౌడ్


పదవి విరమణ పొందిన ఏఎస్సై గణేష్‌ను సన్మానిస్తున్న ఎస్సై తదితరులు

**కొడంగల్,నవంబర్ 1ప్రభాతవార్త**
విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే పోలీసులకు సమాజంలో ఎల్లప్పుడు మంచి గుర్తింపు ఉంటుందని అలాంటి కోవలో కొడంగల్ ఏఎస్సైగా విధులు నిర్వహించిన బూర్గుపల్లి గణేష్ సేవలు ప్రశంసనీయమని ఎస్సై రవిగౌడ్ అన్నారు.కొడంగల్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తు స్వచ్ఛంద పదవి విరమణ పొందిన గణేష్‌ను మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైతో పాటు పోలీసుల సిబ్బంది ఘనంగా సన్మానిస్తు వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగులు,పోలీసులకు బదిలీలు,పదవి విరమణ సహజమని,కానీ వారు చేసిన సేవలను ప్రజలు ఎల్లప్పుడు గుర్తించుకుంటారని అన్నారు.పోలీసు శాఖలో 29 సంవత్సరాలు పాటు సేవలు అందిస్తు విధి నిర్వహణలో ఎలాంటి మచ్చ లేకుండా స్వచ్ఛంద పదవి విరమణ పొందడం హర్షణీయమన్నారు.కొడంగల్ ఏఎస్సైగా 10 నెలల పాటు విధులు నిర్వహించిన గణేష్ పదవి కాలంలో అంకిత భావం,నిబద్ధతతో విధులు నిర్వహిస్తు ప్రజలతో మమేకమై సేవలు అందిస్తు పోలీసు శాఖలో మంచి పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు.పదవి విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యలతో అనందంగా జీవితం గడపాలని ఆకాంక్షించారు.అనంతరం ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది గణేష్‌ను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఏఎస్సై బాలకిషన్,హెడ్‌కానిస్టేబుల్ శివరామ్‌గౌడ్,పోలీసు సిబ్బంది నమియోద్దిన్‌ప్రసన్నకుమార్,హరీష్,బలరాం,హరిలాల్,శ్రీకాంత్‌గౌడ్,నరేందర్‌రెడ్డి,శంకర్,ఫరీద్,శ్రీకాంత్,దత్తు,ప్రశాంత్,మానస,లలిత,రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి పనులు చూసి ఓర్వలేక నాపై తప్పుడు ఆరోపణలు

**శంకర్‌పల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త :**
గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక శంకర్‌పల్లి మండలం మీర్జగూడ గ్రామం మాజీ సర్పంచ్‌లు పంతం మల్లేష్‌యాదవ్, పంతం సంజీవ్‌యాదవ్‌లు నాపై ఆరోపణలు చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మీర్జాగూడ గ్రామ సర్పంచ్ రవీందర్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సోమవారం నాపై భూమి కబ్జా చేశారని తప్పుడు ఆరోపణలు చేసి అధికారులకు ఫిర్యాదు చేయడం సిగ్గు చేటని గతంలో వీరు మీర్జగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డినగర్‌లో ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లను విచ్చలవిడిగా అమ్ముకుని మూడు సార్లు సస్పెన్షన్ వేటు పడిందని అలాంటిది నిత్యం ప్రజల మధ్యనే ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో ప్రత్యేకమైన నిధులు తీసుకువచ్చి మీర్జాగూడ, ఇంద్రారెడ్డినగర్‌లో సీసీ రోడ్డు అండర్ డ్రైనేజ్ వీధి దీపాలు లాంటివి ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగింద న్నారు. రాజకీయంగా ఎదుర్కొలేక నాపై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. సర్వే నెం.8 వెంకన్నగుట్టలో 5ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి మాజీ సర్పంచులు పంతం మల్లే ష్, పంతం సంజీవలు రియాల్టర్లకు అమ్ముకున్నారని జిల్లా కలెక్టర్ బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అక్రమాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.


ఆందోళన చేస్తున్న ప్రజాప్రతినిధులు

# హుషారుగా సాగిన రాహుల్ జోడో యాత్ర

**శంషాబాద్ నవంబర్1,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర శంషాబాద్‌లో హుషారుగా సాగింది.కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర సోమవారం రాత్రి శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి వరకు సాగింది.తొండుపల్లిలో రాత్రి బస చేసిన ఆయన మంగళవారం తెల్లవారుజామున 6 గంటలకు తిరిగి పాదయాత్రను కొనసాగించారు.తొండుపల్లి నుండి కిషన్ గూడ,శంషాబాద్ ,సిద్ధాంతి,సాతంరాయి,గగన్ పహాడ్ మీదుగా ఆరాంఘర్ వరకు అటు నుండి శివరాంపల్లి ,హసన్ నగర్ మీదుగా చార్మినార్ బయలుదేరి వెళ్లారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి దాటే వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర వెంట సాగారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు అభిమానులు కార్యకర్తలతో ఈ ప్రాంత కిక్కిరిసి


జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పోయింది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యనాయకులు కార్యకర్తలు జోడో యాత్రలో రాహుల్ గాంధీతో పాటు ముందుకు సాగారు.కాంగ్రెస్


రాహుల్ గాంధీతో కలిసి నడుస్తున్న శంషాబాద్ కాంగ్రెస్ నేతలు

నాయకులు జ్ఞానేశ్వర్ యాదవ్,ముద్ద గౌని వేణు గౌడ్ ,సానెం శ్రీనివాస్ గౌడ్, మైలారం సులోచన జలపల్లి నరేందర్,సంజయ్ యాదవ్,గడ్డం శేఖర్ యాదవ్,కమ్మదనం జీవన్ గౌడ్,నందరాజు గౌడ్,పిట్టల యాదయ్య ముదిరాజ్, మంచర్ల అశోక్,కిష్టయ్య,పరమేష్,తదితరులు పాదయాత్రల్లో పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర దిగ్విజయం

**- యాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వీర్లపల్లి**

**షాద్‌నగర్, నవంబర్ 1, (ప్రభాతవార్త) :**
దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ సాహతోపేతమైన భారత్ జోడో యాత్ర చేపట్టి గత రెండు రోజులు షాద్‌నగర్ నియోజకవర్గంలో కొనసాగించడం చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలనను అంతం చేయడానికి చేపట్టిన భారత్ జోడో పాదయాత్రను షాద్‌నగర్‌లో దిగ్విజయం చేయడం జరిగిందని, గ్రామీణ స్థాయి కార్యకర్తల నుంచి నాయకుల వరకు ప్రతి ఒక్కరు వారం రోజుల పాటు శ్రమిస్తూ పట్టుదలతో ఈ యాత్రను విజయవంతం చేశారని, అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్ద యాత్రలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అందరిని సమన్వయం చేసుకుంటూ యాత్రను దిగ్విజయం చేయడం మాములు విషయం కాదని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తు యాత్రను జయప్రదం చేయడానికి తరలి వచ్చిన అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్రతో షాద్‌నగర్ నియోజకవర్గంలో పార్టీకి పూర్వ వైభవం రావడం తథ్యమని వీర్లపల్లి శంకర్ ఆశభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో షాద్‌నగర్ గడ్డ కాంగ్రెస్ అడ్డగా


మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

మారపోతుందని, అందుకు నిదర్శంగా రాహుల్ గాంధీ స్వాగత సభ నిలుస్తుందని అన్నారు. రాహుల్ గాంధీకి స్వాగతం పలకడానికి సుమారుగా 40వేల మంది కార్యకర్తలు, నాయకులు తరలి రావడం చూస్తుంటే నియోజకవర్గంలో పార్టీ ఎంత పటిష్టంగా ఉందో ఇతర పార్టీల నాయకులకు ఇప్పటికే అర్థమై ఉంటుందన్నారు. యాత్ర దిగ్విజయం చేసి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలకు, పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, ఆయా శాఖల అధికారులకు కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మరాసిపేట్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ


సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ముహూర్తం చేసిన సర్పంచు ఎం.గీతమహేందర్,పాల్గొన్న ఎంపిటిసి ఎస్.ఇందిర,తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 1, ప్రభాతవార్త**
బొమ్మరాసిపేట్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆ గ్రామ సర్పంచు ఎం.గీతమహేందర్ భూమిపూజ చేసి ముహూర్తం చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామంలో సుమారు 20లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు సర్పంచు పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని చౌడాలమ్మ గుడి నుంచి గొల్ల ఆగమ్మ నివాసం వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఎం.గీతమహేందర్‌తో పాటు గ్రామ ఎంపిటిసి ఇందిర, గ్రామపంచాయతీ పాలకవర్గం, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ వరం


కీసరలో కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ నాయకపు మాధురి

**కీసర,నవంబరు1,ప్రభాతవార్త:**
పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ ఒక వరంలాంటిదని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రమైన కీసర గ్రామానికి చెందిన ముగ్గరికి కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ పథకం ఒక వరంలాంటిదని అన్నారు.రాష్ట్రంలోని ఆడపడుచులకు సీఎం కేసఈఆర్ ఒక అన్నవలే, మేనమామవలే అండగా నిలుస్తున్నారన్నారు.నేడు మహిళలు ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ,వార్డు సభ్యులు రామారం ప్రదీప్‌కుమార్,బండారి శంకర్‌గౌడ్, ముద్దం వెంకటేష్,చిలుక ప్రవీణ్,బలిజోనిబావి క్రిష్ణరెడ్డి,నాయకులు శీలం మల్లేష్,కన్నబోయిన రమేష్,జూపల్లి అశోక్,అల్లదుర్గం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జోడోయాత్ర సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**కొడంగల్,నవంబర్ 1ప్రభాతవార్త**
కాంగ్రేస్ పార్టీ అధినేత,ఎంపీ రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో పాదయాత్రలో భాగంగా మంగళవారం హైద్రాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన బహిరంగ సభకు కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రేస్ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు.కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అద్వర్యంలో నియోజకవర్గంలోని కొడంగల్,దౌల్తాబాద్, బొంరాస్‌పేట్,కోస్గీ,మద్దూర్ తదితర మండలాల నుంచి కాంగ్రేస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు వివిధ వాహనాల్లో తరలివెళ్ళారు.ఆయా మండలాల నుంచి హైద్రాబాద్‌కు తరలివెళ్ళిన వారిలో పీసీసీ ప్రతినిధులు ఎండీ. యుసుఫ్,నందారం ప్రశాంత్,కొడంగల్ పట్టణ అద్యక్షులు కొడంగల్ నయ్యూం, యువజన కాంగ్రేస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు,నాయకులు సోమశేఖర్, ఆసిఫ్ ఖాన్,దాము,రుద్రారం సాయిలు,ఆనంద్‌రెడ్డి, చెన్నారెడ్డి, సంజీవ్‌రెడ్డి, బాల్‌రాజ్,నర్సి ములుగౌడ్,రాంచంద్రారెడ్డి,జయక్రిష్ణ,వెంకట్‌రాములుగౌడ్,బోడి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్,వెంకట్రావ్,వీరణ్ణ,సత్యపాల్,వార్ల విజయ్‌కుమార్, నాగులపల్లి నరేందర్,మద్దూర్ జడ్పీటీసీ రఘుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.ఈ


రాహుల్‌గాంధీ సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రేస్ అధినేత రాహుల్‌గాంధీ జూడో పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నదని,రానున్న ఎన్నికల్లో పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణాలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# ఔషధ భోజనంతో అనారోగ్య సమస్యలు దూరం


ఔషద భోజన ప్రాముఖ్యతను వివరిస్తున్న సత్యానంద స్వామి

**-విరుద్ధ ఆహారాలకు విరుగుడుగా పనిచేస్తుంది..**
**-అమృతాంగమయ ఎన్విరాన్మెంటల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సత్యానంద స్వామి**

**పూడూరు, నవంబర్ 01, ప్రభాతవార్త:**
పూడూరు మండల పరిధిలోని ఓం శ్రీ అమృతాంగమయ ఎన్విరాన్మెంటల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఔషధ మూలికలతో తయారుచేసిన ఔషధ భోజనంతో అనారోగ్య సమస్యలు దూరమవుతాయని ట్రస్టు వ్యవస్థాపకులు సత్యానంద స్వామి తెలిపారు. ధామగుండం ఆలయ సమీపంలోని శ్రీ అమృతాంగమయ ఎన్విరాన్మెంటల్ ట్రస్టులో మంగళవారం ఔషధ భోజనం వితరణ కార్యక్రమం చేపట్టారు. వికారాబాద్, పూడూర్, హైదరాబాద్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఔషధ భోజనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యానంద స్వామి మాట్లాడుతూ, శ్రీ సాయిదాస్ స్వామీజీ స్ఫూర్తిగా అందించే ఔషధ భోజ నంతో షుగర్, బీపీ, కిడ్నీ, ఒళ్ళు నొప్పులు తదితర వ్యాధులు దూరం అవుతాయని ఆయన తెలిపారు. రోజువారిగా విరుద్ధ ఆహారాలైన బిర్యానీలు, నాన్‌వెజ్‌లు అధిక మోతాదులో ఉప్పు, చక్కెర కలిగిన తీసుకునే భోజనాలకు నెలకు ఒకసారి తినే ఔషధ భోజనం విరుగుడుగా పనిచేసి ఆరోగ్యం చేకూరుస్తుందని అన్నారు. భోజనంలో ఉపయోగించే మారేడు, వెలగ, సరస్వతి ఆకు, రత్నపు రుష, వామ ఆకు, నేల ఉసిరి, బ్రహ్మీ, పత్రి ఆకు తదితర విలువైన ఔషధ మొక్కల తో ఈ భోజనం తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఔషధ భోజనం యాంటీ ఆక్సిడెంట్లుగా పని చేస్తాయని పేర్కొన్నారు. ఔషద భోజనం చేసిన తర్వాత రాత్రి సమయంలో ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోరాదని, అప్పుడే ఔషధం పనిచేస్తుందని సూచించారు. అందరూ ఆరోగ్యంగా దీర్ఘాయు ష్షు పొందేందుకు ఔషధ భోజనం అందిస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. 1998 నుంచి దామగుండం ఆలయ ప్రాంగణంలో ఔషధ భోజనం అందించే వారిమని, అటవీ శాఖ అధికారులు దామగుండం ఆలయ ప్రాం గణంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టరాదని ఆదేశించడంతో ట్రస్ట్ ప్రాంగణం లో ఔషధ భోజనం ఏర్పాటు చేశామని అన్నారు. ఇప్పటి నుంచి ప్రతి నెల 1వ తేదీన అమృతాంగమయ ఎన్విరాన్మెంటల్ ట్రస్టులో ఔషధ భోజనం అందించడం జరుగుతుందని, ప్రజలు ఈ ఔషద భోజనాన్ని స్వీకరించి దీర్ఘాయుష్షను పొందాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి క్రీడాపోటల్లో సత్తా చాటిన మహాత్మా జ్యోతిబా పూలే విద్యార్థులు


ఇంటర్ సోసైటి గేమ్స్‌కు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ శంకర్‌బాబు, ఉపాధ్యాయులు

**కొడంగల్ రూరల్, నవంబరు 1 (పభాతవార్త):**
రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో కొడంగల్ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అక్టోబరు 19, 20, 21 తేదిల్లో మేడ్చల్ జిల్లా తుర్కలపల్లిలో జరిగిన మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో అండర్'-14 విభాగంలో పాఠశాలకు చెందిన సిహెచ్ కార్తీక్, యం.మనోహర్ ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చారు. కబడ్డీ పోటీల్లో టి.శ్రీకాంత్ అత్యుత్తమ ప్రతిభను కనబర్చుగా అండర్"-విభాగంలో సి.మనోజ్ లాంగ్ జంప్‌లో కాంస్య పతాకం, 4. 100 రిలేలో బంగారు పతకాన్ని సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్‌బాబు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిబ కనబర్చిన విద్యార్థులు త్వరలనే జరిగే ఇంటర్ సోసైటి గేమ్స్‌లో పాల్గొంటారని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలల జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ వై.యాదయ్యగౌడ్, పీఈటీ పర్శురాం, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన ఉండాలి
### -కమిషనర్ సాబేర్ అలీ

**శంషాబాద్ నవంబరు1,ప్రభాతవార్త :**
పాఠశాల స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సాబెర్ అలీ సూచించారు.మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు ఏకాస్ట్ సెక్షన్ కాలనీలో ప్రైవేట్ పాఠశాలల్లో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసగించారు.తడి ,పొడి చెత్త వేరు చేయడంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తే వారు తమ ఇళ్లల్లో వాటిని పాటించడంతో పాటు తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తారని అన్నారు.ప్రతి ఇంటి ముందు ప్రతి బస్తీలో హరితహారం పెంపొందించాలని సూచించారు.మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీకాంత్,పాఠశాల ఉపాధ్యాయులు నగర దీపికలు పారిశుధ్య సిబ్బంది,పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖోఖోకు ఎంపికైన దిర్సంపల్లి విద్యార్థులు


ఎంపికైన వారితో దిర్సంపల్లి పాథశాల విద్యార్థులు

**దోమ నవంబర్ 1 ప్రబాతవార్త :**
33వ జాతీయస్తాయిలో జరిగే అండర్ 14 ఖోఖో పోటిలకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపిక కాగ దోమ మండలములోని దిర్సంపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాథశాల నుండి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.వీరిలో పి.మదుప్రియారెడ్డి,పి.వైశాలి,పి.సాయిసుజన్,కె.భరత్ ఎంపికైనట్లు దిర్సంపల్లి పాఠశాల ఉపాద్యాయులు తెలిపారు.మహరాష్ట్ర రాష్ట్రంలోని సతారా జిల్లా పల్తాన్ ప్రాంతములో ఖోఖో పోటిలు జరుగుతున్న తెలిపారు. ముంబాయికి బయలుదేరిన విద్యార్థులు చక్కటి ప్రతిభ తో ఖోఖో ఆటలో విజయం సాదించి పాఠశాలకు,మండలానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని దోమ మండల పిఆర్‌టియు అధ్యక్షులు కేశవులు,ప్రదానకార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్ ను,పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

## ఎన్‌ఎఫ్‌సీనగర్ కేవీలో స్కౌట్స్, గైడ్స్ శిబిరం


ఎన్ఎఫ్‌సీనగర్ కేంద్రీయ విద్యాలయలో స్కౌట్స్ అండ్ గైడ్స్ శిభిరం నిర్వహిస్తున్న అధికారులు (మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు)

**ఘట్‌కేసర్, నవంబర్ 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎన్ఎఫ్‌సీనగర్‌లోని కేంద్రీయ విద్యాలయలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ 3వ టెస్టింగ్ శిభిరం నిర్వహించారు. అక్టోబర్ 29 నుంచి 31 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన శిభిరంలో 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కేవీ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్‌రావు శిభిరంలో మాట్లాడుతూ దేశసేవలో స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలీంటర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అధికారులు రామకోటి, షమీమ్, సహాయకులుగా శంకర్, రాజేశ్వరీ, స్వామిల పర్యవేక్షణలో విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి వారి ప్రతిభ, ప్రదర్శనను తెలుసుకున్నారు. 29న ప్రారంభమైన శిభిరం మూగు రోజులు పాటు జరుగగా పాటలు, సాంస్కృ తిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. శిభిరం ముగింపు సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

**ముగిసిన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకుడి అంత్యక్రియలు**

**దౌల్తాబాద్,నవంబర్ 01,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై,హైదరాబాద్‌లోని ఆపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెప్ప అంత్యక్రియలు మంగళవారం తన స్వంత గ్రామం అయిన దౌల్తాబాద్‌లో ముగిశాయి.ఈ కార్యక్రమంలో పలువురు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా,మండల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు,మండల నాయకులు,ఉపాధ్యాయులు అంత్యక్రియల్లో పెద్ద సంఖ్యల్లో పాల్గోని నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా పలువురు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు,మండల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు బందెప్ప మృతి ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని అన్నారు.ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు.మంచి వ్యక్తిత్వం గల ఉపాధ్యాయుడి మరణంతో మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎమ్మెల్యే చొరవతో ఆశమ్మకుంటతండాకు రోడ్డు మంజూరు

**కొడంగల్,నవంబర్ 1ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఆశమ్మకుంటా తండాకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చొరవతో బీటీ రోడ్డు మంజూరైనట్లు ఎంపీటీసీ రామునాయక్, శ్రీనివాస్ నాయక్‌లు తెలిపారు.ఎంతో కాలంగా తండాకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తండావాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొవడం జరిగిందన్నారు.తాండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గత పాలకులకు విన్నవించినా ఎలాంటి ఫలితం దక్కలేదన్నారు.తండాకు రోడ్డు సౌకర్యాం కల్పించాలని ఇటీవలే ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే తండాకు రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నిత్యానందం అప్పాయిపల్లి నుంచి ఆశమ్మకుంటా తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి పరిశీలించి ఎస్టిమేట్ వేయడం జరిగిందన్నారు.తండాకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేయడం పట్ల తండావాసులు ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తండావాసులు రమేష్, గోపాల్‌నాయక్,రాందాస్ తదితరులు పాల్గొన్నారు.


ఆశమ్మకుంటా తండా రోడ్డును పరిశీలిస్తున్న అధికారి